మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట





# పాలమూరు బిడ్డగా పేదలకు అండగా ఉంటా..!

- లాల్చీ వేస్తే లాల్ బహదూర్ శాస్త్రీ కాడు.. పంచకడితే రాజశేఖర్‌రెడ్డి కాడని మర్రి పంచకట్టని ఎద్దేవా
- తాగి ఫామ్‌హౌస్‌లో పండిన సీఎంను ఇంటికి పంపాల్సిందే
- దళిత గిరిజనులకు అండగా ఉన్నది.. సంక్షేమ పథకాలు అమలు చేసింది కాంగ్రెస్ పార్టీయే
- దళిత గిరిజనుల అవమానపరిచిన వారిని గద్దె దింపాల్సిందే...
- అధికార పార్టీలు, నాయకుల తీరుని ఎండగట్టిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 22, ప్రభాతవార్త:** నల్లమల్ల ప్రాంత వాసిగా, పాలమూరు బిడ్డగా రాష్ట్రంలోని పేదలందరికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అండగా ఉంటానని టీపీసీసీ అధ్యక్షులు, మల్కాజ్‌గిరి ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజిన పల్లి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన దళిత గిరిజన ఆత్మ గౌరవ సభకు రాష్ట్ర వ్యవహారాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేతో కలిసి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ బిజినపల్లి మండ లంలో మార్కండేయ రిజర్వాయర్ ఏడాది లోపే నిర్మిస్తామని హామీ ఇచ్చి నాలుగేళ్లు అయిన పూర్తి చేయలేదని, పరిశీలించేందుకు వెళ్లిన సీనియర్ నాయకులు మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి, ఆయన వెంట ఉన్న దళిత గిరిజన కాంగ్రెస్ నాయకులపై గొంతుపై కాలు పెట్టి భౌతిక దాడులకు దిగిన వారిని అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య దేశంలో అధికార పార్టీ.. ప్రజలకు హామీ ఇచ్చి పని చేయక పోతే ప్రశ్నించి కొట్లాడి హక్కులను సాధించేందుకు ప్రతిపక్ష పార్టీగా నిలదీస్తే తట్టుకోలేక అధికార పార్టీ గుండాలు దళిత, గిరిజన నాయకులపై దాడికి పాల్పడటం అమానుష చర్యగా అభివర్ణించారు. నాగంతో పెట్టుకుంటే స్థానిక ఎమ్మెల్యే మర్రి పని అవుటేనని, నాగం జనార్ధన్‌రెడ్డి రాజకీయ అనుభవం అంతా వయస్సు లేని మర్రి జనార్ధన్‌రెడ్డి నాగం జనార్ధన్‌రెడ్డి గురించి మాట్లాడటం సిగ్గుచేటుకరన్నారు. నాగం జనార్ధన్‌రెడ్డి చేసిన అభివృద్ధి స్థానిక ప్రజా ప్రతినిధులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నాగం జనార్ధన్‌రెడ్డిపై విమర్శలు చేసే ముందు స్థాయి, అర్హత గుర్తించుకొని మాట్లాడాలని ఎమ్మెల్యేకు కితాబిచ్చారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ చలువతోనే ప్రత్యేక రాష్ట్రం సిద్ధిస్తే ఈ రాష్ట్రం అధికారంలోకి వచ్చిన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాష్ట్రాన్ని అన్ని విధాల నాశనం చేశారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి నల్లమట్టి అక్రమ ఇసుక వ్యాపారాలతో కలిసి దోచుకుంటున్నారన్నారు. 8 నెలల్లోనే సాధారణ ఎన్నికలు వస్తాయని, ఎన్నికల్లో అధికార పార్టీ నాయ కులకు ఓటు హక్కు ద్వారా బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. దళిత గిరిజన వెనుకబడిన తరగతులకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని, ఎవ్వరికి భయపడాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసినటువంటి ఆరోగ్యశ్రీ 108, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వంటి ప్రాజెక్టుల ద్వారా తాగు, సాగునీరు అందుతున్నాయ న్నారు. ఎనిమిదేళ్ల కాలంలో రైతుబంధు పేరుతో అన్ని రకాల వ్యవసాయ ఎరువులపై సబ్సిడీలను ఎత్తేయడమే కాకుండా ఇన్‌పుట్ సబ్సిడీలను కూడా ఇవ్వకుండా కేవలం ఎకరాకు రూ.10వేలు ఇస్తూ పేద రైతులకు రూ.30 వేల వరకు నష్టం కలిగిస్తున్నారని వివరించారు . వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం ఇస్తే బ్రతుకులు మారుతాయని, అందుకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధి నాయకత్వ నాయకులు తదితరులు ఉన్నారు.





## ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యం

● ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, జనవరి 22, ప్రభాతవార్త:** ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు రూపొందించి అమలు చేస్తోందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండలం తిమ్మినోనిపల్లి గ్రామ పంచాయతీ గ్రామానికి చెందిన లింగయ్య గౌడ్‌కు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.40వేల చెక్కును ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు తన నివాసంలో ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. అదే విధంగా కడ్తాల్ పట్టణంలో విశ్వగురు బసవేశ్వర విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీ రాములుతో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని విగ్రహావిష్కరణ గావించారు. కల్వకుర్తి పట్టణంలో రూఫింగ్ షెడ్ ప్రారంభోత్సవాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్లలో మాయమవుతున్న ప్లాట్లు!

**జడ్చర్ల, జనవరి 22 ప్రభాతవార్త:** జడ్చర్లలో అధికార పార్టీ నాయకుల ఆగడాలు ఎక్కువయ్యాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా జడ్చర్ల మండల శివారులోని మాచారం గ్రామ సమీపంలో సర్వే నంబర్ 41,42,43లలో గత 30 సంవత్సరాల క్రితం వ్యవసాయ భూమిని ప్లాట్లుగా చేసి కర్నూలుకు చెందిన వ్యక్తి వాయిదాల పద్దతిన అమ్మాడు. బ్లాకులుగా చేసి (ఒక్కో బ్లాకులో 1000) ప్లాట్ల వరకు అమ్మాడు. కానీ జడ్చర్ల చెందిన కొందరు ఆ ప్లాట్లపై కన్నేశారు. ఇంకేముంది చేతిలో అధికారముంది. అండగా ఎమ్మెల్యే ఉన్నాడు. మాకేం అనుకుంటూ ప్లాట్లలో ఉన్న హద్దురాళ్లను తొలగించి మళ్లీ ప్లాట్లు చేయడానికి సిద్ధపడగా గతంలో ప్లాట్లు కొన్న వారు అభ్యంతరం వ్యక్తం చేయడంతో వారిపై దాడికి పాల్పడడానికి ప్రయత్నించారని బాధతులు వాపోతున్నారు. భూకబ్జా దారులపై పోలీసులు, అధికారులు చర్యలు తీసుకుని మా ప్లాట్లు మాకు ఇప్పించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

**-ఎల్‌ఓసీ ద్వారా పేదలకు మెరుగైన వైద్యం: నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు**




సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎంపీ

**వంగూరు, జనవరి 22 ప్రభాతవార్త:** పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎల్ఓసీ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు అన్నారు. వంగూరు మండలంలోని పోల్కంపల్లి గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన బుదూరి లక్ష్మమ్మ మెరుగైన వైద్యానికి ఎంపీ పోతుగంటి రాములు తెలంగాణ ప్రభుత్వం ద్వారా రూ.2.50లక్షల ఎల్ఓసీని మంజూరు చేయించి ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని కృషి చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ సీఎంఆర్ఎఫ్ ద్వారా పేద ప్రజల మెరుగైన వైద్యానికి భరోసా కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయన్న, బాధితురాలి కుటుంబ సభ్యులు రొట్టె ఆంజ నేయులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలే చేరికలకు మూలం..

**-నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**




పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 22 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పర్చుకునేందుకు కారెక్కుతున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం తిమ్మాజిపేట మండలంలోని పుల్జాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ మాజీ సరంచ్‌లు వెంకటయ్య, చంద్రయ్యల తమ బృందంతో కలిసి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాభి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంబడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తుందని, పేదలను అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి కులాల వారిగా అభివృద్ధి పరుస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి పర్చేందుకు ప్రత్యేక నిధులను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాలను అభివృద్ధి పరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తాండలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా నిధులను మంజూరు చేయడం విశేషమన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోనే కాదు... భారతదేశంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మేమందరం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## కోయిల్‌సాగర్‌లో 27.11 ఫీట్లకు తగ్గిన నీటిమట్టం

**-ఎడమ కాలువ ద్వారా మాత్రమే ఆయకట్టుకు నీటివిడుదల**




**దేవరకద్ర, జనవరి 22 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్ లో ఆదివారం సాయంత్రం నాటికి నీటిమట్టం 27.11 ఫీట్లకు తగ్గింది. ప్రాజెక్టు నుండి గత కొన్ని రోజులుగా ఆయకట్టుకు నీటిని వదులుతుండటంలో ప్రాజెక్టులో నీటి మట్టం క్రమేపి తగ్గుముఖ ం పడుతుంది. కోయిల్ సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీరు 27.11 ఫీట్లకు వచ్చి చేరింది. ఇదిఇలా ఉండగా ప్రాజెక్టు నుండి కేవలం ఎడమ కాలువద్వారా మాత్రమే ఆయకట్టుకు నీటినివిడుదల చేస్తున్నారు. ఇదిఇలా ఉండగా ప్రాజెక్టు కుడికాలువ ద్వారా ఆయకట్టుకు సోమవారం సాగు నీటిని విడుదల చేసే అవకాశం ఉంది.

# చడ్డీగ్యాంగ్ హల్‌చల్

- ◆మొన్న మహబూబ్‌నగర్, నిన్న జడ్చర్ల..
- ◆తాళం వేసిన ఇండ్లే టార్గెట్
- ◆వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగలు
- ◆భయాందోళనలలో ప్రజలు
- ◆ప్రత్యేక గస్తీ నిర్వహిస్తున్న పోలీస్ యంత్రాంగం







జడ్చర్ల, మహబూబ్‌నగరలో సీసీ పుటేజీల్లో రికార్డు అయిన చడ్డీగ్యాంగ్ దృశ్యాలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి22,ప్రభాతవార్త:** చడ్డీగ్యాంగ్ అలజడి మళ్లీ మొదలైంది. వారు సంచిరిస్తున్నారనే సమాచారంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తాళం వేసి బయటకు, ఊర్లకుగానీ వెళ్లాలంటే జంకుతున్నారు. ఉదయం సంచిరిస్తూ రెక్కీ నిర్వహించి రాత్రిళ్లు దొంగతనాలకు పాల్పడుతుండడంతో భయాందోళనకు గురవుతున్నారు.

**వరుస చోరీలకు యత్నం:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బృందావన్ కాలనీలో వరుస దొంగతనాలకు పాల్పడ్డారు. 12 తులాల బంగారం అపహరించుకుపోయారు. వారం రోజుల కిందట ఓ ఇంట్లో భారీగా నగదు, బంగారం దోడిపీకి యత్నించారు. స్థానికంగానే ఓ అపార్ట్‌మెంట్ వద్ద చోరీకి యత్నింస్తుండగా పోలీసులు గుర్తించి పట్టుకునేందుకు ప్రయత్నించగా పరారైనట్లు పోలీసులు చెబుతున్నారు. గతేడాది సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో భారీ ఎత్తున బంగారు, నగదు ఎత్తుకెళ్లిన ఘటనలు చోటు చేసుకున్నాయి. షాద్‌నగర్ లోని పరిగి రోడ్డులో నలుగురు సభ్యులు మారణాయుధాలతో సంచిరించినట్లు సీసీ కెమెరాల్లోనూ రికార్డయిన దశ్యాలు అప్పట్లో కలకలం రేపాయి. సైబరాబాద్ కమిషనరేట్, ఎల్‌బీనగర్ ప్రాంతాల్లోనూ ఈ ముఠా సభ్యులు కలకలం రేపా రు. చాలా చోట్ల చైన్ స్నాచింగ్‌లకు పాల్పడ్డారు. తాజాగా మళ్లీ జడ్చర్లలో గ్యాంగ్ తిరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. రెండు రోజుల కిందట స్థానికంగానే సీసీ పుటేజీల్లో దృశ్యాలు రికార్డయినట్లు పోలీసులు చెబుతున్నారు.

**ఎవరీ చడ్డీ గ్యాంగ్?:** చడ్డీ గ్యాంగ్ దేశంలోని వివిధ ప్రాంతాల్లో విస్తరించిన ఓ దొంగల ముఠా. వీరు కేవల చడ్డీలు, బనియన్లు ధరిస్తారు. ఒంటికి నూనే, ఆముదం లాంటి జారి పోయే నూనేలు పూసుకొని చోరీలు, దోపీడీలకు పాల్పడుతారు. కొన్ని సార్లు మారణాయుధాలతోనూ సంచరిస్తుంటారు. తరుచూ ఓ ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి వెళ్తుంటారు. వీరు ఒకే చోట, ఒకే ప్రాంతంలో ఉండరు. కావునా ఈ ముఠా సభ్యులను పట్టుకోవడం పోలీసులకు సవాలుగా మారింది. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కాలనీల్లో కూలీ పనులు చేసే వారిలాగా సంచరిస్తుంటారు. అలా సమాచారం సేకరించి దోపిడీలకు పాల్పడి ఆ ప్రాంతం విడిచి వెళ్తుంటారు.

> చడ్డీ గ్యాంగ్.. వారం రోజులుగా ప్రజలకు నిద్ర లేకుండా చేస్తున్న ఓ దొంగల ముఠా. తాళం వేసిన ఇండ్లే టార్గెట్‌గా పెట్టుకుని చోరీలకు పాల్పడుతుంటారు. రెండు మూడు రోజులు కిందట మహబూబ్‌నగర్‌లో సంచరిస్తున్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. తాజాగా శనివారం జడ్చర్లలో చడ్డీగ్యాంగ్ తిరుగుతున్నట్లు స్థానికులు గుర్తించారు. సీసీ పుటేజీల్లో కూడా చిత్రాలు నమోదు కావడంతో చడ్డీగ్యాంగ్ అని పోలీసులకు కూడా ప్రాథమిక అంచనాకు వచ్చారు. ప్రజలను అప్రత మత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ప్రత్యేక బృందాలతో తనిఖీలు పహారా కాస్తు విస్తృతంగా గాలిస్తున్నారు.

**అప్రమత్తంగా ఉండాలి...**

ప్రజలు ఎవరూ భయాందోళన చెందకూడదని పోలీసులు సూచిస్తున్నారు. ఉదయం అంతా సంచిరిస్తూ రాత్రిళ్లు తాళం వేసిన ఇండ్లే లక్ష్యంగా దోపీడీలకు పాల్పడుతున్నారని కావునా ఇండ్లకు తాళం వేసి వెళ్లవద్దని చెబుతున్నారు. సీసీ కెమెరాల్లో దృశ్యాలు రికార్డు కావడంతో ప్రజలను అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గ్యాంగ్ సభ్యులను పట్టుకునేందుకు విస్తృతంగా గాలిస్తున్నట్లు వెల్లడించారు.

**ప్రత్యేక గస్తీ నిర్వహిస్తున్నాం : డీఎస్పీ మహేశ్‌కుమార్**

చడ్డీ గ్యాంగ్‌ను పట్టుకునేందుకు ప్రత్యేకంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం. రాత్రిళ్లు ఆటోల్లో ప్రచారం నిర్వహిస్తూ ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నాం. ప్రజల్లో భయాన్ని తొలగించేందుకు ఎస్పైలతో పెట్రోలింగ్ చేయిస్తున్నాం. మరింత దృష్టి సారించి గ్యాంగ్‌ను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రజలు ఎవరూ ఆందోళన చెందొద్దు. ఇండ్లకు తాళాలు వేసి వెళ్లొద్దు. చుట్టు పక్కల వారిని గమనిస్తూ ఉండాలి. కొత్తవాళ్లు, అనుమానాస్పదంగా కనిపిస్తే 100కు డయల్ చేయండి.

## మన్యంకొండలో ఘనంగా స్వామివారి తిరుచ్చిసేవ

**దేవరకద్ర, జనవరి 22 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారితిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు ఈ సేవ నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామశ్చరణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భుక్తులు భక్తి పారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మన్యంకొండలో తిరుచ్చి సేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవ పై ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధానపూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యా నందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## అన్ని గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

◆అలంపూర్ ఎమ్మెల్యే డా.వి.ఎం అబ్రహాం



డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

**అలంపూర్, జనవరి 22 ప్రభాతవార్త:** అలంపూర్ మున్సిపాలిటీలోని 3వ వార్డులో రూ.9 లక్షలతో చేపడుతున్న డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే డా.వి.ఎం అబ్రహాం భూమిపూజ చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే గాంధిచౌక్ వద్ద జరుగుతున్న సెంట్రల్ డివైడర్ లైటింగ్, డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈసంద్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. పట్టణాల్లో, గ్రామాల్లో పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ప్రణాళికా బద్దంగా పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. త్వరితగతిన డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయని ఆయన కొనియాడారు. సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. ప్రజా సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తి లేదని ఆయన అన్నారు. అలంపూర్ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తున్నామని అన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇండ్లకు స్వచ్ఛమైన తాగునీటిని ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని పట్టణాలు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పని చేస్తున్నారని తెలిపారు. అలంపూర్ నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత నాదే అని ఆయన అన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ మండలాల అధ్యక్షులు, కో ఆప్షన్ మెంబర్లు, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 24న నారాయణపేట జిల్లాకు ఐటి, పురపాలకశాఖ మంత్రి కెటిఆర్ రాక

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 22 ప్రభాతవార్త:** ఈనెల 24వ తేదీన ఐటి, పురపాలకశాఖల మంత్రి కెటిఆర్ నారాయణపేట జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నందున జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎస్పీ వెంకటేశ్వర్లు, అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిత్తల్‌లు రూట్ మ్యాప్ ఆధారంగా మొదటగా హెలిప్యాడ్ దగ్గర పబ్లిక్ రాకుండా బందోబస్తు సరౌండింగ్ బారికేట్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. విఐపి కాన్వాయ్‌కి ఎలాంటి అడ్డంకులు లేకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల వద్ద శిలాఫలకాలను, భూమిపూజ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు వేగవంతం చేయాలని తెలిపారు. సఖి సెంటర్ కొండారెడ్డిపల్లి చెరువు దగ్గర సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. సిటిజన్ పార్కు, అనంతరం మిని స్టేడియంలోని పరేడ్ గ్రౌండ్‌ను పరిశీలించి విఐపి స్టేజీ వరకు బారికేట్స్, భద్రత ఏర్పాట్లను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పబ్లిక్ మీటింగ్‌కు వచ్చే వాహనాలను టౌన్ శివారులోని ఏర్పాటు చేయాలని టౌన్‌లోకి ఎలాంటి వాహనాలను అనుమతించరాదని, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, ఆర్డీఓ రాంచందర్, సిఐ రవిబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌టీపీని బలోపేతం చేద్దాం...



**వెల్దండ, జనవరి 22 ప్రభాతవార్త:**నియోజకవర్గంలో వైఎస్ఆర్‌టీపీని బలోపేతం చేద్దామని కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి చీమర్ల అర్జున్‌రెడ్డి అన్నారు. యువతకు వైఎస్ఆర్‌టీపీ అధిక ప్రాధాన్యత నిస్తుందని, మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో వైఎస్ఆర్‌టీపీ జెండాను చీమర్ల అర్జున్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు తెలంగాణ వైఎస్సార్ పార్టీని తీసుకెళ్తామని, సీఎం కేసీఆర్ చేపడుతున్న అనాగరిత, ఆరాచక పాలనను తీసుకెళ్తామన్నారు. ప్రజల పక్షాన తెలంగాణ వైఎస్ షర్మిలా పోరుడుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కమాలొద్దిన్, ఖుద్ధుస్, సాయిలు, వెంకటేష్, రఘునాథ్‌రెడ్డి, సాయి, పవణ్, రాకేష్‌రెడ్డితో పాటు తదితరులు ఉన్నారు..

## నేడు అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం..

**కల్వకుర్తి, జనవరి 22 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలోని వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని సోమవారం నిత్య పూజలతో వేద మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగా వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్‌బాబు పేర్కొన్నారు. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవలు, 6 గంటలకు అభిషేకం, 10 గంటలకు పల్లకీ సేవ, 10.30 గంటలకు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలతో పాటు ఉదయం 11 గంటలకు హోమము, మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్‌బాబు తెలిపారు. అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

## లయన్స్‌క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలి...



**కల్వకుర్తి, జనవరి 22 ప్రభాతవార్త:**లయన్స్‌క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని రూఫింగ్ షెడ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని కల్వకుర్తి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుర్తి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్, తన బృందానికి అభినందనలు తెలియజేశారు. నూతనంగా ఏర్పాటు అయిన కల్వకుర్తి లయన్స్‌క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, కల్వకుర్తి ప్రాంతంలో పేద ప్రజలకు లయన్స్‌క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాన్ని మరిన్ని చేరువలో ఉండాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్‌కు సూచించారు. కార్యక్రమంలో లయన్ కార్యదర్శి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సీఐ రామకృష్ణ జన్మదిన వేడుకలు



**వెల్దండ, జనవరి 22 ప్రభాతవార్త:**వెల్దండ పోలీస్ సర్కిల్ వలాయాధికారి రామకృష్ణ జన్మదినోత్సవ వేడుకలను ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు సంజీవ్‌కుమార్, మాజీ ఎంపీపీ జయప్రకాష్, జీయాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్యయాదవ్‌లు సీఐచే కేక్ కట్ చేయించి పుష్పగుచ్ఛం, శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీఐకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో సర్పంచ్ రామకృష్ణ, నాయకులు ఉప్పు ఆంజనేయులు, యెన్న శ్రీనివాస్‌రెడ్డి, రాజుయాదవ్, నారాయణనాయక్, అలీ, నాగేష్, పోలే రాజు, సమీర్ అహ్మెద్ షేక్, రామస్వామి తదితరులు ఉన్నారు.

## మృతి చెందిన సిరివెన్నల కుటుంబానికి అండగా ఉంటాం...

**-ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ జయప్రకాష్**



**వెల్దండ, జనవరి 22, ప్రభాతవార్త:**హైదరాబాద్‌లోని మలకపేట ప్రభుత్వాసుపత్రిలో గత వారం రోజుల క్రితం మృతి చెందిన వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామానికి చెందిన సిరివెన్నల కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ జయప్రకాష్‌లు అన్నారు. సిరివెన్నల కుటుంబాన్ని ఆదివారం ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ జయప్రకాష్‌లు వేర్వురుగా పరామర్శించి తమ వంతు ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కొండలుయాదవ్, జగన్, రమేష్‌నాయక్, నాయకులు పోలే వెంకటేష్, కొమ్ము అంజయ్య, రామకృష్ణ, పర్వతాలుయాదవ్, కొమ్ము వెంకటయ్య, రాజు,జంగయ్య, జగదీశ్వర్, నూకం నాగేష్, కుమార్, తిరుపతయ్య, అంజయ్య తదితరులు ఉన్నారు.

## వాల్మీకి దేవాలయ శిలామండప నిర్మాణానికి విరాళం



**మల్దకల్, జనవరి 22 ప్రభాతవార్త :** రామాయణ మహాకావ్యాన్ని రచించిన మహర్షి వాల్మీకి దేవాలయ శిలామండప నిర్మాణానికి శ్రీ స్వయం భూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణమాన్య పట్వారి ప్రహ్లాదరావు, పద్మావతమ్మ దంపతులు రూ. 1,00,000ల విరాళం మల్దకల్ మండల వాల్మీకి పూజారులకు ఆదివారం అందజేశారు. దేవాలయ కార్యాలయంలో వాల్మీకి పూజారులు కుండికాళ్ల సమక్షంలో విరాళాన్ని అందజేశారు. గత పది సంవత్సరాల క్రితం మల్దకల్‌లో వాల్మీకి విగ్రహ ప్రతిష్ట చేయగా చిన్న గర్భగుడి నిర్మించారు. దేవాలయాల్ని శిలామండప దేవాలయంగా మలిచేందుకు వాల్మీకి పూజారులు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ప్రహ్లాదరావు మాట్లాడుతూ వాల్మీకి కులస్తులకు ఆరాధ్య దైవమైన మహర్షి వాల్మీకి విగ్రహాన్ని దేవాలయ స్థలమైన సర్వే నంబర్ 339లో గతంలో నెలకొల్పడం జరిగిందని, శిలామండప నిర్మాణం చేస్తే శాశ్వతంగా ఉంటుందని తాను తనవంతుగా విరాళం అందజేశారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వాల్మీకి పూజారులు, కొండికాళ్ల, ఎమ్మిగనూరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మనసున్న మారాజు మహేశన్న..



**మహ్మదాబాద్,జనవరి 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు మూడు గుడిసెలు పూర్తిగా కాలిపోవడంతో ఆదివారం ప్రమాదం జరిగిన చోట ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి సహకారం అందిస్తామని భరోసా కల్పించి తక్షణ సహాయంగా రూ. 15000లు అందజేశారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ లక్ష్మినారాయణ, సీనియర్ నాయకులు రాజ్‌కుమార్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బిక్షపతి, గ్రామ సర్పంచ్ కిరణ్‌కుమార్‌రెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## బస్టాండ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**మహ్మదాబాద్,జనవరి 22 ప్రభాతవార్త :** మహ్మదాబాద్ మండలం నంచర్ల ఎక్స్ రోడ్డులో పాత బస్టాండ్‌ను ఆదివారం పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత బస్టాండ్‌ను ఆధునీకరించి ప్రయణీకులకు ఇబ్బంది కలగకుండా బస్టాండ్ వాడుకలోకి తీసుకురావాలని మండల నాయకులకు, ఆర్టీసి అధికారులకు తెలిపారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ లక్ష్మినారాయణ, సీనియర్ నాయకులు రాజ్‌కుమార్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బిక్షపతి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్మీపల్లిలో శ్రీ కనకదుర్గాదేవి బ్రహ్మోత్సవాలు ప్రారంభం..

- విఘ్నేశ్వరపూజతో ఉత్సవాలకు శ్రీకారం
- ఏకకాలంలో దేవతామూర్తులకు అభిషేకాలు
- అలంకరణలో దర్శనమిచ్చిన దేవతామూర్తులు



లక్ష్మీపల్లిలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**దేవరకద్ర,జనవరి 22 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలో కొలువుదీరిన శ్రీ కనకదుర్గాదేవి అష్టమవార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది అమ్మవారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ అమ్మ వారి బ్రహ్మోత్సవాలను దేవస్థానం నిర్వహకులు మొసలి ప్రతాప్‌రెడ్డి,పుష్పలత దంపతుల అధ్వర్యంలో ప్రారంభించారు. ఈ నెల 24 వరకు ఈ ఉత్సవాలు జరుగనున్నాయి. ఉత్సవాల చివరిరోజు మహబూబ్‌నగర్ కు చెందిన హరిబాబు కుటుంబసభ్యుల అధ్వర్యంలో భక్తులతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా దేవస్థానాన్ని విద్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు. ఈ ఉత్సవాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో హాజరవుతారు.

**ఘనంగా విఘ్నేశ్వరపూజ...**

శ్రీ కనకదుర్గాదేవి బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటిరోజు అమ్మవారి సన్నిధిలో విఘ్నేశ్వరపూజ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. అలాగే పుణ్యహవచనం. పంచగవ్యప్రాశన, గోపూజ. సమస్రనామార్చరన, మండపారాధన, అంకురార్పణం, ధ్వజారోహణం, అగ్నిమథనం, గణపతిహోమం, వాస్తు హోమం, నీరాజనం, మంత్రపుష్పం, దర్బారుసేవ తదతర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే దేవస్థానం ముందున్న దేవతామూర్తుల విగ్రహాలకు అష్టోత్తర కళాభిషేకం పూజా కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. 108 కళశాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం పూజా కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం నిర్వహకులు మొసలి ప్రతాప్‌రెడ్డి,పుష్పలత దంపతులతో పాటు గ్రామస్థులు,పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

**ఏకకాలంలో దేవతామూర్తులకు అభిషేకాలు..**

శ్రీ కనకదుర్గాదేవి బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటిరోజు దేవస్థానంలో కొలువుదీరిన దేవతామూర్తులందరికి ఏకకాలంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పూజలు నిర్వహించారు. సాయిబాబతో పాటు సీతా,రామ,లక్ష్మణ,ఆంజనేయస్వామి దేవాతామూర్తులతో పాటు శివలింగానికి వివిద రకాల పూజలు నిర్వహించారు. అలాగే మహామంగళహారతి కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కనకదుర్గామాతతో పాటు దేవతామూర్తులందరిని వివిద రకాల పూలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. దీంతో దేవస్థానంలోని దేవతామూర్తులందరూ అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు.

**నేడు సామూహిక కుంకుమార్చన..**

శ్రీ కనకదుర్గాదేవి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రెండవరోజు అమ్మవారి సన్నిధిలో సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.అలాగే సాయిహోమం,నవగ్రహహోమంలతో పాటు ఆంజనేయస్వామి, సుబ్రమణ్యస్వామి,రుద్రహోమాలు,నీరాజనం,మంత్రపుష్పములు తదతర పూజలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం నిర్వహకులు మొసలి ప్రతాప్‌రెడ్డి,పుష్పలత దంపతులు,దేవస్థానం కమిటి సభ్యులు తెలిపారు. కావున అమ్మవారి బ్రహ్మోత్సవాలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## హాస్టల్‌ని ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు..



విద్యార్థులతో మాట్లాడుతున్న ఫుడ్ కమీషన్ సభ్యులు కొంతం గోవర్ధన్ రెడ్డి



విద్యార్థుల వంటకాలను పరిశీలిస్తున్న రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు

**శ్రీరంగాపురం,జనవరి 22 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆదివారం తెలంగాణ రాష్ట్ర సభ్యులు కొంతం గోవర్ధన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లోని వంటగదిని పరిశీలించి భోజనం కూరగాయలు రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం హాస్టల్ విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇంగ్లీషు, ఇతర సబ్జెక్టులతో పాటు జనరల్ ప్రశ్నలు వేసి విద్యార్థుల ప్రతిభను తెలుసుకున్నారు. విద్యార్థుల సబ్జెక్ట్ గురించి గానీ జనరల్ ప్రశ్నలకు సమాధానం చెప్పకపోవడంతో ఆయన వ్యక్తం చేశారు. సూర్యుడు ఏ వైపు ఉదయిస్తాడు, దేశానికి స్వాతంత్రం ఏ సంవత్సరంలో వచ్చింది అనే ప్రశ్నలకు విద్యార్థులకు సమాచారం చెప్పలేకపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న విద్య ఈ రకంగా ఉండడం వల్ల ప్రభుత్వం ఆశయం నెరవేరడం లేదని సంక్షేమ అధికారులు, విద్యా అధికారులు హాస్టల్ విద్యా అధికారులు హాస్టల్ విద్యార్థులను మూల్యాంకనం చేసి తరుచుగా పరీక్షించాలని ఆయన అన్నారు.

## పారిశుద్ధ్యం నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించను:మున్సిపల్ ఛైర్మన్



శానిటేషన్, పారిశుద్ధ్య పనితీరును పరిశీలిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్

**గద్వాల టౌన్,జనవరి 22 ప్రభాతవార్త :** గద్వాల మున్సిపాలిటీ పట్టణ పరిశుభ్రత కొరకు నిరంతరం కృషి చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్ ఆదివారం తెల్లవారుజామున 5 గం.ల సమయంలో ఆకస్మికంగా వెళ్లి పాత బస్టాండ్, వైఎస్ఆర్ సర్కిల్, బాలభవన్, కూరగాయల మార్కెట్, న్యూ బస్టాండ్, కృష్ణవేణి ఫ్లైఓవర్ తదితర ప్రాంతాలకు ఆకస్మికంగా వెళ్లి శానిటేషన్, పారిశుద్ధ్య పనితీరును తనిఖీ చేసి పర్యవేక్షించారు. అదేవిధంగా మురికి కాలువల పూడికతీత పనులను కూడా పరిశీలించారు. ఈసందర్భంగా ఛైర్మన్ కేశవ్ మాట్లాడుతూ గద్వాల పట్టణ పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అన్నారు. పట్టణంలో చిరు వ్యాపారులు టీ స్టాండ్ యజమానులతో ఎక్కడ పడితే అక్కడ టీ కప్పులు చెత్తా చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను బయట వేయకుండా మున్సిపాలిటీ వాహనాలలో వేయాలని సూచించారు. లేనిఎడల నోటీసులు జారీ చేసి వారికి జరిమానా వేయాలని మున్సిపల్ జవాన్లకు తెలిపారు. పట్టణం పరిశుభ్రత కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని గద్వాల పట్టణ ప్రజలను కోరారు. పారిశుద్ధ్యం నిర్వహణ నిర్లక్ష్యాన్ని సహించేది లేదని శానిటేషన్‌పై మరింత ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ అధికారులకు ఛైర్మన్ కేశవ్ ఆదేశించారు. కార్యక్రమంలో శానిటరి ఇన్స్‌పెక్టర్ ఇంఛార్జి మన్సూర్ రెహమాన్, రంగన్న, జవాన్లు పాండు, పరమేష్, నరసింహ, మారుతి, చిన్న వీరన్న, అనిల్, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలకు బిజెపి కార్యకర్తలు సిద్దంగా ఉండాలి

**బిజెపి పార్టీ రాష్ట్ర ఎడ్యుకేషనల్ సెల్ కన్వీనర్ బంగి లక్ష్మణ్**



బిజెపి పార్టీ కార్యకర్తలతో రాష్ట్ర ఎడ్యుకేషనల్ సెల్ కన్వీనర్ బంగి లక్ష్మన్న

**ఇటిక్యాల,జనవరి 22 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని అందుకు కార్యకర్తలు,నాయకులు సిద్దంగా ఉండాలని గ్రామాలలో బూత్ కమిటీ అధ్యక్షులు ప్రతి ఓటరును కలిసి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలు వివరించాలని బిజెపి పార్టీ రాష్ట్ర ఎడ్యుకేషనల్ సెల్ కన్వీనర్ బంగి లక్ష్మన్న కార్యకర్తలకు వివరించారు. ఆదివారం మండల పరిధిలోని సాతర్ల, వావిలాల, శనగపల్లి గ్రామాలలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ బూత్ అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎడ్యుకేషనల్ సెల్ కన్వీనర్ బంగి లక్ష్మన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా బూత్ కమిటీలను పటిష్టపరచడానికి సలహాలు,సూచనలు ఇచ్చారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటినుండే పార్టీ పటిష్టం కొరకు అలాగే గ్రామంలోని ప్రతి ఓటర్లు బూత్ అధ్యక్షులు కలుస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించాలని వచ్చే ఎన్నికలకు బూత్ అధ్యక్షులు కీలకమని అందుకు నాయకులు, కార్యకర్తలు సిద్దంగా ఉండాలని కార్యకర్తలను ఆదేశించారు. మైనార్టీ మోర్చా అధ్యక్షులు అబ్దుల్లా మండల సోషల్ మీడియా ఇంఛార్జి మురళీధర్, 4వ డివిజన్ బిజెపి ప్రెసిడెంట్ శ్రీను,పరశురాముడు, కాశీనాథ్, పరమేష్‌నాయుడు, లింగన్న, రాముడు, గజేంద్ర నాగముని, తిరుమలేష్, ఆయా గ్రామాల ప్రజలు సమావేశంలో పాల్గొన్నారు.

## వ్యవసాయ పొలంలో విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి



కుమారుడు మృతి చెందడంతో రోదిస్తున్న తల్లిదండ్రులు



మృతుడు బొగ్గు మల్లేష్ (ఫైల్)

**లింగాల,జనవరి 22 ప్రభాతవార్త :** వ్యవసాయ పొలంలో విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గ్రామానికి చెందిన బొగ్గు మల్లేష్ (25) అనే యువకుడు తన వ్యవసాయ పొలంలో బోరు మోటార్ దగ్గర ఉన్న స్టాటర్‌ను ఆన్ చేయడానికి వెళ్లాడు. ప్రమాదవశాత్తు స్టాటర్‌ను ఆన్ చేయడానికి వెళ్లాడు. ప్రమాదవశాత్తు స్టాటర్‌లో ఉన్న వైర్లు తగిలి యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పొలం దగ్గరకు కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తల్లి ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. మృతునికి ఇంకా వివాహం కాలేదు. యువకుడు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించిన ట్రాఫిక్ ఎస్సై విజయ్‌భాస్కర్



డ్రంక్ అండ్ డ్రైవ్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

**గద్వాల టౌన్,జనవరి 22 ప్రభాతవార్త :** మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవనే విషయాన్ని అందరు గ్రహించాలని గద్వాల ట్రాఫిక్ ఎస్సై విజయభాస్కర్ అన్నారు. గద్వాల పట్టణంలోని రాయచూరు రహదారిపై గద్వాల ట్రాఫిక్ ఎస్సై విజయభాస్కర్ తన సిబ్బందితో కలిసి ఆదివారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలను ఆపి వారికి బ్రీత్ ఎన్‌లైజర్‌తో తనిఖీలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయినా, అనుమతి పత్రాలు, లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. గద్వాల పట్టణంలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహస్తున్నామన్నారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాన్ని నడిపితే శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఆరు నెలల పాటు వారి డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది శివకుమార్ పాల్గొన్నారు.

## బాధితుడికి మందడి సరోజ్‌రెడ్డి పరామర్శ



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి22,ప్రభాతవార్త:** బాధితులకు, ఆపన్నులకు నేనున్నానంటూ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మందడి సరోజ్‌రెడ్డి భరోసా కల్పిస్తున్నారు. ఆదివారం భూత్పూర్ మండలం కర్వెన గ్రామానికి చెందిన మహెమూద్ ఫయాజ్ మూడు రోజులు కిందట రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న మందడి సరోజ్‌రెడ్డి ఫయాజ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. అధైర్య పడొద్దని అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయనవెంట మొల్గర జహంగీర్,యాదగిరి, భాస్కర్,ఆదిల్, కాట్రావత్ ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

## రూ.2.50లక్షల ఎల్ఓసీ చెక్కు అందజేత...



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 22 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ మున్సిపాలిటిలోని 2వ వార్డుకు చెందిన వై.అంజనమ్మ గత కొన్ని రోజులుగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆర్థిక పరిస్థితులతో మెరుగైన వైద్య చికిత్స చేయించుకోలేకపోయారు. అంజనమ్మ ఆర్థిక పరిస్థితిని స్థానికులు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి వివరించడంతో స్పందించిన ఆయన అంజనమ్మ ఆరోగ్య రీత్య అవసరమయ్యే రూ.2.50లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేయించి ఆదివారం బాధితురాలి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించిన గోలి



**కల్వకుర్తి, జనవరి 22 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం కుర్మిద్ద తాండకు చెందిన సంతోష్ కుమార్తె స్వప్నశ్రీ ఇటీవల వారం రోజుల క్రితం గుండె పోటుకు గురైంది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం సంతోష్ ఇంటికి చేరుకొని స్వప్నశ్రీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని రూ.5వేల ఆర్థిక సహాయం అందజేసి బాధితురాలి కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుభాష్, నాయకులు సతీష్, శ్రీనునాయక్, వినోద్‌నాయక్, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తికి ఎల్ఓసీ చెక్కు అందజేత...



**వెల్దండ, జనవరి 22 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన తిరుపతయ్య హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను కోరగా... స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా రూ.2లక్షల చెక్కును ఆదివారం తన నివాసంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అందించారు. కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, జనవరి 22 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణంలోని 19వ వార్డుకు చెందిన ఎండీ. సిరాజ్ అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంట్లోనే చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ సభ్యులు ఎండీ.సిరాజ్ కుటుంబాన్ని పరామర్శించి ఫౌండేషన్ తరుపున రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. బాధితుడిని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కాలనీ వాసులు అబ్దుల్ ఖాదర్, ఉస్మాన్, రవి, నరేష్, ఫౌండేషన్ సభ్యులు ఆవ గణేష్, శేఖర్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## షెడ్డు నిర్మాణానికి భూమిపూజ



**మూసపేట,జనవరి 22 ప్రభాతవార్త :** మూసపేట మండల పరిధిలోని వేముల గ్రామంలో ఉన్న సహకార సంఘం షెడ్ నిర్మాణానికి దాదాపు 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయే షెడ్డు ఆదివారం జడ్పీటిసి ఇంద్రయ్య స్థానిక సర్పంచ్‌తో కలిసి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, సర్పంచ్ అరుణ రఘుపతిరెడ్డి,ఉపసర్పంచ్ సాయమ్మ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మి నరసింహయాదవ్, కొండయ్య, శివరాములు, బుగ్గన్న, గొల్ల కురుమల సంఘం అధ్యక్షులు తిరుపతి, సత్యనారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణయ్య, చిన్న వెంకయ్య, శ్రీశైలం, పెద్ద వెంకటయ్య, బురన్న, గొల్ల కురువ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి..

**జాతీయ సంఘం అధ్యక్షులు వేముల వెంకటేష్**



**వనపర్తి ప్రతినిధి,జనవరి 22 ప్రభాతవార్త** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో వడ్డెరులకు సముచిత స్థానం కల్పిస్తామని గుట్టలపై హక్కులు కల్పిస్తామని, ఎస్టీ సాధనకు కృషి చేస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చెప్పిన మాటలను నిలబెట్టుకోవాలని వడ్డెర జాతీయ సంఘం అధ్యక్షులు వేముల వెంకటేష్ అన్నారు. ఆదివారం జిల్లా స్థాయి నాయకులను కలిసారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర హక్కుల సాధన కోసం వనపర్తి జిల్లా స్థాయిలో సమావేశంలో ఇచ్చిన హామీలను మంత్రి నిరంజన్ రెడ్డి అమలు పరచాలని అన్నారు. కులవృత్తులకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని ఎస్టీ సాధన కోసం కృషి చేస్తామని జిల్లా కేంద్రంలో కుల సంఘానికి 20గుంటల స్థలంలో జిల్లా స్థాయి కమిటీ హాల్ ఏర్పాటు కు కృషి చేస్తానని అదే విధంగా కులవృత్తి అయిన గుట్టలపై రాయి కొట్టుకునేందుకు అనుమతులు ఇస్తామని మంత్రి చెప్పిన మాటలు ఏ ఒక్కటి అమలు కాలేదని ఇప్పటికైనా ఇచ్చిన నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. ప్రతి గ్రామంలో కుల సంఘ కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా అధ్యక్షులు సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి వడ్డె ఈశ్వర్, జిల్లా అధ్యక్షులు భూమయ్య, జరుపటి మధు, నాయకులు రమేష్, వెంకటేష్, ఈశ్వర్, రామచందర్. జయశంకర్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు వికాస సమితి 2005..



**వనపర్తి టౌన్,జనవరి 22 ప్రభాతవార్త:** సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ మైదానంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీకి జిల్లా అధ్యక్షుడిగా బుసిరెడ్డి స్వామి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌వీఎస్ నాయకులు మాట్లాడుతూ ఆర్టీఐ 2005 సమాచార హక్కుచట్టం మొక్క హక్కుల కోసం సామాన్య ప్రజలకు అందుబాటులోకి ప్రతి అధికారి యొక్క పరదర్శకత పనితీరును పౌరులకు సమాచారం హక్కు తీరును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు రాసమెని బాలరాజు, ఉపాధ్యక్షులు మండ్ల దేవన్న నాయుడు, కావలి బాలస్వామి నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రకుమర్, కార్యదర్శి సింగిరెడ్డి ఆంజనేయులు, కోశాధికారి ఎం.కె.సమీర్, సోషల్ మీడియా అధ్యక్షులు జి.వెంకటేష్, జిల్లా ప్రచార కార్యదర్శి జి.ఆంజనేయులు, సహాయ కార్యదర్శి పి.బాలరాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యానికి హాజరైన మాజీ మంత్రి చిన్నారెడ్డి..



**జల్లాఘణపురం,జనవరి 22 ప్రభాతవార్త** :మండల కేంద్రంలోని సరోజిని దేవి ఫంక్షన్‌హాల్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల లింగస్వామి కుమార్తె పుట్టచీర మహోత్సవ శుభకార్యానికి ఆదివారం మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు డా.జి.చిన్నారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీ పై వ్యతిరేకత ఉందని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. త్వరలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న పాదయాత్రకు సంఘీభావంగా మండల పరిధిలోని నాయకులు గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పని చేస్తే రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గంజాయి రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డా.నరేందర్ గౌడ్, ప్రభాకర్, దేవన్న యాదవ్, ప్రతాప్, జయాకర్, మైబూబ్, రవి, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తెరకు ప్రత్యేక పూజలు...

**కొత్తకోట,జనవరి 22 ప్రభాతవార్త** :మండల పరిధిలోని శ్రీశ్రీశ్రీ స్వయంభూ కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 24వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహిస్తారు. అందులో భాగంగా బ్రహ్మోత్సవాలకు ఆ గ్రామంలో నూతన తెరను తయారు చేయించారు. ఆదివారం తిరుమల తిరుపతి దేవస్థానం వేదపండితులైప పురుషోత్తమాచార్యులు శ్రీమన్ మణికుమార్, శ్రీమన్ మధుసూదన్ శర్మలచే పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం ఇట్టి తెరును వేద పండితులచే ప్రతిష్టించనున్నారు. అందుకుగాను మహాప్రసాద వితరణ రాము, సువర్ణ దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మెన్ వామన్ గౌడ్, సర్పంచ్ బుచ్చన్న, ఎంపీటీసీ శశిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఎం.కృష్ణయ్య, సత్యారెడ్డి, సురేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సురేంద్రాచారి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కంఠభరితంగా సెమీ ఫైనల్..



**కొత్తకోట,జనవరి 22 ప్రభాతవార్త** :మండల కేంద్రంలోని బుల్స్ ఏలెవెన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు ఆదివారం సెమీ ఫైనల్ పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. అజ్జకోలు, కొత్తకోట మదినా టీం పోటీపడగా కొత్తకోట మదినా టీం గెలుపొందింది. ఆత్మకూర్, కొత్తకోట మదినా టీంలు ఫైనల్‌లో తలపడుతున్నాయి. ఈ జట్లను మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ టోర్నమెంట్‌లో 40జట్లు పోటీ పడగా గత వారం రోజుల పుండి పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, శ్రీను జీ, వసీంఖాన్, నిర్వాహకులు వికాస్, మహేష్, రాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నిడిపితే చర్యలు తప్పవు...

**వాహనాల తనిఖీ చేసిన ఎస్ఐ హరిప్రసాద్**



**పెద్దమందడి,జనవరి 22 ప్రభాతవార్త** :మద్యం తాగి వాహనాలే నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దమందడి ఎస్ఐ హరిప్రసాద్ అన్నారు. ఆదివారం ఎస్ఐ హరిప్రసాద్ వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ హరిప్రసాద్ మాట్లాడుతూ చట్టానికి విరుద్ధంగా నడిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తప్పనిసరి హెల్మెట్ ధరించి, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండవలెనని అన్నారు. ఆటోలో సీట్ల కెపాసిటీ ఎక్కువగా ఎక్కించుకుంటే కేసు నమోదు చేస్తామని అన్నారు. రోడ్డు దాటుటప్పుడు జాగ్రత్తగా చూసి వెళ్లాలని అన్నారు. అదే విధంగా ట్రాక్టర్ వీల్స్ రోడ్లపై నడిపితే జరిమానాతో పాటు కేసు నమోదు చేస్తామని అన్నారు. 18 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలు వాహనాలు నడపరాదని చట్టరీత్య నేరం అని అన్నారు. పోలీసులకు అందరు సహకరించాలని అన్నారు.

# కర్ణె తాండా లిఫ్టుతో ఎత్తైన ప్రాంతాలు సస్యశ్యామలం..

### కర్ణె తాండ లిఫ్టు కుడికాల్వ నిర్మాణ పనులు ప్రారంభం..ఎంపీపీ కృష్ణా నాయక్.

**జల్లాఘణపురం,జనవరి 22 ప్రభాతవార్త** : మండల పరిధిలో ప్రతిష్టత్మకంగా నిర్మిస్తున్న కర్ణెతాండ ఎత్తిపోతల పథకం లిఫ్టు పనుల్లో భాగంగా ఆదివారం కర్ణె తాండా లిఫ్టు కుడి కాల్వ నిర్మాణ పనులను ఎంపీపీ కృష్ణా నాయక్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతా ఎకరాలకు నీరు అందించాలనే ధ్యేయంతో మండల పరిధిలో ఎత్తైన ప్రాంతాలకు సాగునీరు అందించడానికి రూ.76కోట్ల నిధులతో కర్ణెతాండా లిఫ్టు పనులను ప్రారంభించిందని గుర్తు చేశారు. లిఫ్టుతో ఎత్తైన ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తున్నామని అన్నారు. మండల పరిధిలోని మామిడిమాడ, పర్వతాపూర్, కర్ణెతాండ, ఆముదంబండ తాండ, గార్లబండ తాండ గ్రామాల రైతులకు సాగునీరు అందించడానికి నేడు కర్ణెతాండ లిఫ్టు కుడి కాల్వ పనులను ప్రారంభిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ప్రతి ఎకరాకు నీరు అందించడానికి సీఎం కేసీఆర్ సాగునీటిపై ఖర్చు చేస్తున్నారని అన్నారు. మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక చొరవతో వనపర్తి జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి కోనసీమ అందాలను తలపించేలా ఎక్కడ చూసిన భూమి పచ్చబడుతుందని పేర్కొన్నారు.

మంత్రి నిరంజన్ రెడ్డి రాత్రి అనక పగలనక కాల్వల వెంట భూములలో నీరు పారించడానికి నిరంతరం శ్రమిస్తు అధికారులను, ప్రజాప్రతినిధులను పరుగులు పెట్టించి అభివృద్ధి పనులు చేపడుతున్నారని అన్నారు. మండల పరిధిలో సాగునీటి రాకతో రైతులు టీఆర్ఎస్ గులాబీ జెండాల కింద ధాన్యపు రాశులు పోసి తమ ఆనందాలను పంచుకున్న సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. రైతుల సంక్షేమమం కోసం తెలంగాణ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. రైతును రాజుగా మార్చడానికి బీడు పడిన భూములకు కృష్ణా జలాలను మళ్లించారని అన్నారు. ప్రతి ఎకరాకు సాగునీటి అందించడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



కర్ణెతాండ లిఫ్టు కుడి కాల్వ నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న ఎంపీపీ కృష్ణ నాయక్

## అమరచింతలో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు..



పట్టుబడిన బైకులను పరిశీలిస్తున్న డీఎస్పీ ఆనంద్ రెడ్డి



కార్డ్ సెర్చ్‌లో సూచనలు చేస్తున్న డీఎస్పీ ఆనంద్ రెడ్డి

**అమరచింత, జనవరి 22 ప్రభాతవార్త** :అమరచింత మున్సిపల్ కేంద్రంలో ఆదివారం తెల్లవారుజామున వనపర్తి డీఎస్పీ ఆనంద్ రెడ్డి, ఆత్మకూర్ సీఐ ఎస్.కె.రత్నం, స్థానిక ఎస్ఐ శివనాగేశ్వర్ నాయుడు ఆధ్వర్యంలో కొత్త ఎస్సీ కాలనీ, పాత ఎస్సీ కాలనీ కార్డెన్ సెర్చ్‌ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆదేశాల మేరకు అమరచింతలో పోలీసులు ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించి ఎలాంటి పత్రాలు లేని 42 బైకులు, 2ఆటోలు స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. ఎలాంటి పత్రాలు లేని వాహనాలను ప్రజలు తీసుకురాదని ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని నిషేదిత వస్తువులను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి సీఐ ప్రవీణ్ కుమార్, వీరితో పాటు జల్లాఘణపురం, రేవల్లి, మదనాపురం, వనపర్తి టౌన్, వనపర్తి రూరల్, ఆత్మకూర్, పాన్‌గల్ మండలాల ఎస్‌లు పాల్గొన్నారు.

## అంజనగిరి గ్రామంలో పోలింగ్ బూత్ కమిటీ నియామకం..



బూత్ కమిటీలను ఎన్నుకుంటున్న దృశ్యం

**వనపర్తి టౌన్,జనవరి 22 ప్రభాతవార్త** : వనపర్తి మండలంలోని అంజనగిరి గ్రామంలో మండల అధ్యక్షులు సర్పంచ్ ఎ.దేవేందర్ అధ్యక్షతన మండల ఇన్చార్జీ బీజేపీ రాష్ట్ర కృష్ణ సమక్షంలో బీజేపీ పోలింగ్ బూత్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. 159 పోలింగ్ బూత్ కమిటీ అధ్యక్షులు పికిలి వెంకటేష్, ఉపాధ్యక్షులు బడగల కృష్ణమూర్తి. మేకల భాస్కర్, ప్రధాన కార్యదర్శి బడకల భరత్ కుమార్, కార్యదర్శులు బడకల గోవర్ధన్, చింతకుంట రామస్వామి, సోషల్‌మీడియా కన్వీనర్ బడకల శివకుమార్ , కమిటీ సభ్యులు పికిలి మన్నెమ్మ, గొల్లపల్లి అలివేల, బడకల నరేందర్, కొమారి శశి కుమార్, చింతకుంట శివకుమార్, బడకల వెంకటేష్, బడకల రాములు, బండపల్లి రాజు, బడకల బాలయ్య, బడకల శివ, పడగల శంకర్, బలరాముడు, ప్రవీణ్ కోమరి, శేఖర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన పోలింగ్ బూత్ కమిటీకి ముఖ్యఅతిథి బి.కృష్ణ మార్గదర్శనం చేస్తూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ బూత్‌లో 22మంది కార్యకర్తలతో సక్రియ బూత్‌ను నియమించడం జరుగుతుందని అంజనగిరి గ్రామంలో కూడా నూతనంగా నియమించబడ్డ 159 పోలింగ్ బూత్ కమిటీ సభ్యులు ప్రేజ్ ప్రముఖులను ఎన్నుకోని పని విభజన చేసుకోవాలని, ప్రతి పేజ్ ప్రముఖ్ తనకు అప్పగించిన 30మంది ఓటర్లను తరుచూ కలుస్తూ ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను వారికి తెలియజేస్తూ అందులో అర్హులైన వారి సూచీని తయారుచేసి మండల, జిల్లా పార్టీ నాయకులను సమన్వయం చేసుకుంటూ వారిని లబిదనఒదదారులుగా చేర్చి వారి సంక్షేమ పథకాలను అందింతే బాద్యత ప్రేజ్ ప్రముఖులదేనని వివరించారు. బీజేపీ రాష్ట్ర పార్టీ నూతనంగా పోలింగ్ బూత్ కమిటీలలో సోషల్‌మీడియా కన్వీనర్ ను ప్రత్యేకంగా నియమించాలి సూచించడం జరిగిందని సోషల్ మీడియా కన్వీనర్ బూత్ పరిధిలోని కమిటీ సభ్యులు పార్టీ అభిమానులు, సానుభూతిపరులు, నరేంద్రమోదీ అభిమానులతో వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేసి జాతీయ, రాష్ట్ర పార్టీలు నూతనంగా తీసుకున్న నిర్ణయాలు, నూతన సంక్షేమ పథకాలు పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల పనితీరుపై సీనియర్ నాయకులు మార్గదర్శకత్వాలను వాట్సప్ గ్రూపులలో తెలియబరుస్తూ పార్టీ ప్రతిష్టతకు కృషి చేయాలని వివరించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు. మండల అధ్యక్షులు కోరమోని అంజి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంబరాలపై రైతుల ఆసక్తి..

### బండలాగుడు పోటీలను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి సత్యారెడ్డి.



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న మొగిలి సత్యారెడ్డి

**పెబ్బేరు, జనవరి 22 ప్రభాతవార్త** :రైతుల సంబరాలపై రైతులు ఆసక్తి చూపడం వల్ల బండలాగుడు పోటీలను నిర్వహించడం అభినందనీయమని ప్రజలను పోటీలను చూస్తా ఉంటే ఎదో తెలియని ఉత్సావం వస్తుందని మన సంస్కృతి సంప్రదాయాలకు అంత శక్తి ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి సత్యారెడ్డి అన్నారు. పెబ్బేరు పట్టణ కేంద్రంలో శ్రీశ్రీశ్రీచౌడేశ్వరి దేవి జాతర ఉత్సవాల్లో భాగంగా జాతీయస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలను 3వరోజు పెద్దఎత్తున నిర్వహించడం జరిగింది. ఈ పోటీలను మొగిలి సత్యారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. పెబ్బేరు పట్టణ కేంద్రంలోని చౌడేశ్వరి దేవి ఉత్సవాలు, బండలాగుడు పోటీలను జాతీయస్థాయిలో గుర్తింపు పొందాయని తెలిపారు. రైతు కమిటీ కి ఎల్లవేళలా నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలుపుతూ ఈ పోటీలను ప్రజలను చూస్తా ఉంటే ఎంతో తెలియని ఉత్సాహం వస్తుందని, మన సంస్కృతి సంప్రదాయాలకు అంతబలం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా రైతు కమిటీ నాయకులు శాలువాతో సత్కరించి ఆర్థిక సహాయం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారపాకుల వెంకటరాములు, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీల్లో పారదర్శకంగా పాటించాలి..!





సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి ఎస్.రవిప్రసాద్ గౌడ్

**వనపర్తి టౌన్,జనవరి 22 ప్రభాతవార్త** :ఉపాధ్యాయ బదిలీల, పదోన్నతుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా పాటించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రవిప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం వనపర్తి జిల్లా కార్యలయంలో ఆఫీస్ బేరర్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాటాలకు ప్రభుత్వం స్పందించి పదోన్నతులు బదిలీలకు పూనకోవడం హర్షనీయమన్నారు. జీవో 317 బాధ్యత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని 13 జిల్లాల భార్య భర్తల కేసులను వెంటనే పరిష్కరించి కోరారు. తమ న్యాయమైన సమస్య కోసం దీక్ష చేస్తున్న ఉపాధ్యాయ అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా ప్రదాన కార్యదర్శి డి.కృష్ణయ్య, ఉపాధ్యక్షురాలు కె.జ్యోతి, కోశాధికారి ఎండి హమీద్, కార్యదర్శులు బి.వెంకటేష్, తిమ్మప్ప, అరుణ, చిరంజీవి, మురళి, హనుమంతు, లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ నోట ఎస్సీ రిజర్వేషన్ మాట..



**వనపర్తి టౌన్,జనవరి 22 ప్రభాతవార్త** :వనపర్తి జిల్లా కేంద్రంలోని రాం నగర్ కాలనీ సంఘం జిల్లా కార్యక్రమంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఇటిక్యాల బండలయ్య అధ్యక్షతన ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరై మాట్లాడుతూ నేషనల్ ఎస్సీ కమీషన్ ను సోషల్ జస్టిస్ వినిస్టర్ అతావాలే, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌంద రరాజన్, బీఎస్పీ పార్టీ తెలంగాణ ఇన్చార్జీ రాంజీ గౌతమ్, రాష్ట్ర మంత్రులపు, జిల్లా కలెక్టర్ లను కలిసి సమగ్రమైన సమాచారంతో కూడి న మెహోరండాలను అందజేసి రజక కులస్థులు ఎస్సీ జాబితాలోకి చేరడానికి అర్హతలు, ఆవశ్యకత గురించి క్షుణ్ణ:గా వివరించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కోరి శ్రీనివాస్, అమరచింత మండల అధ్యక్షులు సూతారి శ్రీనివాస్, కుంచరపు మల్లేష్ తదితరలు పాల్గొన్నారు.

## అడ్డాకుల తేనీటి విందులో పాల్గొన్న ఈటెల రాజేందర్..





**అడ్డాకుల,జనవరి 22 ప్రభాతవార్త** :యాగంటి పుణ్యక్షేత్రం దర్శనం అనంతరం హైదరాబద్ లో తిరుగు ప్రయాణంలో అడ్డాకుల మండలం కేంద్రం నందు బీజేపీ రాష్ట్ర నాయకులు దేవరకద్ర బాలన్న ఆహ్వానం మేరకు బీజేపీ జాతీయ నాయకులు ఎమ్మెల్యేఈటెల రాజేందర్ తేనీటీ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయేది ఎన్నికల సమయం, కార్యకర్తల అందరు మరో పోరాటానికి సిద్ధమై దేవరకద్ర నియోజకవర్గంలో బీజేపీ గెలుపుకు కృషి చేయాలని తెలిపారు.

## ఈనెల 24 నుండి జమ్ములమ్మ ఉత్సవాలు....



**అమరచింత, జనవరి 22 ప్రభాతవార్త** : అమరచింత మున్సిపల్ కేంద్రం శివారులో వెలసిన శ్రీజమ్ములమ్మదేవి ఉత్సవాలు ఈనెల 24నుండి ప్రారంభమవుతాయని శ్రీజమ్ములమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షులు మంగలి నరసింహులు తెలిపారు. జమ్ములమ్మ ఉత్సవాలలో భాగంగా సోమవారం సాయంత్రం 4గంటలకు అమరచింత శ్రీ మార్కొండేయ దేవాలయంలో అమ్మవారి వెండి ఆభరణాలు, పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బాజా భజంత్రీలతో ఘనంగా ఊరేగింపు నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## కుటుంబ కలహాలతో అన్నదమ్ముల మధ్య కత్తుల దాడి..

**కొత్తకోట,జనవరి 22 ప్రభాతవార్త** : కానాయిపల్లి గ్రామంలో గోపాల్, పురుషోత్తం అనే ఇద్దరు అన్నదమ్ముల మధ్య నాలుగు నెలలక్రితం నెలకొన్న కుటుంబ కలహాలతో ఒకరినొకరు కొట్టుకునే స్థాయికి వెల్లింది. ఇట్టి విషయమై గోపాల్ కుటుంబ సభ్యులు పురుషోత్తం భార్య తో గొడవపడ్డారు దీంతో మనస్థాపం చెందిన పురుషోత్తం 4నెలల క్రితం భార్య భర్తను వదిలి పుట్టింటికి వెల్లింది. తన భార్య తనను వదిలి పుట్టింటికి వెళ్లడం పురుషోత్తం మనసులో పెట్టుకొని గొడవకు కారణమైన గోపాల్ కుటుంబ సభ్యులు ఆదివారం పురుషోత్తానికి ఎదురుపడగా పురుషోత్తం ఆటోతో గోపల్ కుటుంబ సభ్యులను ఢీ కొట్టి ఆటో లో ఉన్న కత్తిని తీసుకోని వారిపై దాడి చేశారు. దాడిలో భాగంగా గోపాల్ తలభాగంలో మెడ భాగంలో, చేతి వేళ్లపై గాయాలు అయినట్లు గోపాల్ కుటుంబ సభ్యులు తెలిపారు. అక్కడే ఉన్న గోపాల్ కుమారుడు సురేష్ తన తండ్రిపై దాడికి పాల్పడ్డ పురుషోత్తంను అదే కత్తితో తలపై కొట్టాడు దీంతో కుటుంబాలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఈనెల 26న డా.బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల..



**అమరచింత, జనవరి 22 ప్రభాతవార్త** :ఈనెల 26న మక్తల్ పట్టణంలో డాక్టర్.బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహాష్కరణ పోస్టర్ ను ఆదివారం అమరచింత మున్సిపల్ కేంద్రం దగ్గర పోస్టర్ ను విడుదల చేశారు. ఈ విగ్రహావిష్కరణ మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, తెలంగాణ గిడ్డంగుల కార్పోరేషన్ చైర్మెన్ సాయించంద్, ప్రొఫెసర్ కాశీం హాజరవుతున్నట్లు విగ్రహావిష్కరణ భారీ సంఖ్యలో హాజరుకావాలని తెలిపారు. పోస్టర్ విడుదల చేసిన వారిలో శ్రీనివాసులు,కర్రె లింగన్న,రాములు, గొల్లపల్లి నారాయణ, పెద్ద అంజప్ప, దత్తత్రేయ వెంకటేష్, అబ్రహం, పెద్దబాలరాజు పాల్గొన్నారు.

## హైదరాబాద్ అథ్లెటిక్స్ కోచ్‌గా భీమగల్ల భరత్‌కుమార్



**రాజాపూర్,జనవరి 22 ప్రభాతవార్త** : రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన భిమగల్ల భరత్‌కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి హైదరాబాద్ అథ్లెటిక్స్ కోచ్‌గా ఎన్నికయ్యారని అతని శ్రేయోభిలాషులు బంగారి వెంకటేష్ తదితరులు తెలిపారు. వచ్చేనెల 9 నుండి 12 వరకు బీహార్‌లో జరిగే అథ్లెటిక్స్ ఆటలకు కోచ్‌గా భీమగల్ల భరత్‌కుమార్ వ్యవహరించనున్నాడని వివరించారు. ఎంతో కష్టపడి అథ్లెటిక్స్ ఆటలకు కోచ్‌గా భరత్ కుమార్ ఎన్నికవ్వడం చాలా గర్వించదగ్గ విషయమని ఈసందర్భంగా తాము మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని బంగారి వెంకటేష్ తెలిపారు.

## శ్రీజోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం



శ్రీజోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన దృశ్యం

**అలంపూర్,జనవరి 22 ప్రభాతవార్త:** శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం 9 గం.ల నుండి శ్రీస్వామివారి ఆనతి స్వీకరణ, మహాగణపతి పూజ, ఋుత్విక్ వరుణము, పున్యాహ వచనం, యాగశాల ప్రవేశము, మహా కలశ స్థాపన మొదలైన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. కార్యక్రమాలను ఆలయ ఈఓ పురెందర్‌కుమార్, ఛైర్మన్ బి. శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ అర్చకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు ఉషాదేవి, పి. జయన్న, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆలయ ముఖ్య అర్చకులు డి.ఆనంద్‌శర్మ, శ్రీకాంత్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆత్మార్పణ దినోత్సవం



**దేవరకద్ర,జనవరి 22 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్య కాపరమేశ్వరిదేవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని సోమవారం నిర్వ హిస్తున్నారు. ప్రతి ఏడాది దేవస్థానంలో ఈ కార్యక్ర మాన్ని నిర్వ హించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే స్థానిక వాసవి కన్య కాపరమే శ్వరిదేవి దేవస్థానంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఉద యం 8లకు అమ్మవారికి అబి షేకం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అలాగే 9లకు కుంకు మార్చన, 10లకు లలిత సహస్రనామపారాయణం తదతర కార్యక్రమాలను నిర్వ హించనున్నారు. కావున ఈ పూజా కార్యక్రమాలకు ఆర్యవైశ్య భక్తులందరూ అధికసంఖ్యలో హాజరు కావాలని దేవ స్థానం ఛైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి కోరారు.

## మూడు నెలలుగా శుభ్రపరచని బుడ్డారెడ్డిపల్లి తాగునీటి ట్యాంక్

- పైకి ఎక్కేందుకు పనిచేయని ఇనుప మెట్లు
- ట్యాంకును శుభ్రపరిచేందుకు భయపడుతున్న కూలీలు
- శుభ్రపరచని నీరే ప్రజలకు తాగడానికి దిక్కు
- నీటి ట్యాంక్ మెట్ల మరమ్మతులకు నిధుల కొరత
- జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే నిధుల కోసం సర్పంచ్ ఎదురుచూపులు



బుడ్డారెడ్డిపల్లె గ్రామంలో శుభ్రపరచని తాగునీటి ట్యాంక్, ట్యాంకుకు ఏర్పాటు చేసిన క్రింది భాగం నుంచి 15 ఫీట్ల దూరం తొలగిపోయిన ఇనుప మెట్లు

**ఇటిక్యాల,జనవరి 22 ప్రభాత వార్త :** మండల పరిధిలోని బుడా రెడ్డిపల్లి గ్రామంలో నివసిస్తున్న 900ల జనాభాకుగాను 20 ఏళ్లక్రితం నిర్మించిన తాగునీటి ట్యాంకు ద్వారా వచ్చే మిషన్ భగీరథ తాగునీరే శరణ్యం. కాగా 3 నెలలుగా తాగునీటి ట్యాంక్‌ను శుభ్రపరచకపవడం అలాగే బ్లీచింగ్ పౌడర్ కలపకపోవడం వల్ల మూడు నెలల కాలం నుండి భయపడుతూ గ్రామానికి చెందిన ప్రజలు అదేనీరు తాగే పరిస్థితి బుడ్డారెడ్డిపల్లె గ్రామంలో కనిపిస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. మూడు నెలలకుపైగా గ్రామంలోని ప్రజలు సగంమంది ప్రజలు మిషన్ భగీరథ నీరు తాగడం లేదని గ్రామ సమీపంలో ఉన్న బోరు మోటార్ ద్వారానే తెచ్చుకుని నీటిని తాగుతున్నామని ట్యాంక్ ద్వారా వచ్చే నీటిని కేవలం వాడుకోవడానికి ఉపయోగిస్తున్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. చిన్న గ్రామం కావడంతో మిషన్ భగీరథ పథకం ద్వారా కొత్త ట్యాంక్ నిర్మాణం చేపట్టకపోవడం అలాగే పాత తాగునీటి ట్యాంకుకే మిషన్ భగీరథ నీటి కనెక్షన్ ఇవ్వడం వల్ల ఆ ట్యాంక్ ద్వారానే ప్రతిరోజు గ్రామంలోకి ప్రజలకు తాగేందుకు నీటి సరఫరాను కొనసాగిస్తున్నారు. గతంలో ట్యాంకు నిర్మాణం చేపట్టిన సమయంలో ట్యాంక్‌పైకి ఎక్కేందుకు గాను కడ్డితో కూడిన మెట్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ మెట్లు కిందిభాగం నుండి 15 ఫీట్ల దూరం మెట్లసైడ్‌కు ఉన్న పట్టుకుని పైకి వెళ్లే ఇనుప కడ్డి పూర్తిగా తొలగిపోవడంతో పైకి ఎక్కి ట్యాంకును శుభ్రపరిచేందుకు గ్రామంలోని ఎవరు కూడా ముందుకు రావడం లేదని గ్రామస్తులు వివరిస్తున్నారు. మూడు నెలలకు పైగా తాగునీటి ట్యాంకును శుభ్రపరచకపోవడం, అందులో బ్లీచింగ్ పౌడర్ వేయకపోవడం,సర్పంచ్, కార్యదర్శి పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. శుభ్రపరచని తాగునీటి ట్యాంకు ద్వారా వచ్చే నీటిని తాగితే వాంతులు, విరోచనలు, వివిధ రకాల రోగాల బారిన పడే అవకాశం ఉందని అందువల్లే భయపడుతూ కొంతమంది ఆ నీటిని తాగుతున్నారని మరికొందరు బోరుద్వారా నీటిని తెచ్చుకుని తాగే పరిస్థితి మూడు నెలలకు పైగా నెలకొందని బుడ్డారెడ్డిపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న బుడ్డారెడ్డిపల్లె గ్రామసర్పంచ్ ఎర్రన్న

**బుడ్డారెడ్డిపల్లి సర్పంచ్ ఎర్రన్న వివరణ:** గ్రామసర్పంచ్ ఎర్రన్న మాట్లాడుతూ గ్రామంలో ఉన్న తాగునీటి ట్యాంకు పైకి ఎక్కేందుకు ఇనుపమెట్లు కొంత భాగం తొలగిపోవడం. 20 ఏళ్ల క్రితం నిర్మించిన ఇనుప మెట్లు కావడంతో అది పూర్తిగా తుప్పు పట్టిపోయిందని అందువల్ల శుభ్రపరిచేందుకు ట్యాంకు పైకి ఎక్కేందుకు ఎవరు కూలీలు ముందుకు రావడం లేదని ఇదివరకే ఒకరు ఇబ్బందులు పడ్డారని అందువల్లే గ్రామంలోని కూలీలు ట్యాంకు ఎక్కేందుకు జంకుతున్నారని మూడు నెలలుగా తాగునీటి ట్యాంకును శుభ్రపరచడం లేదని సర్పంచ్ ఎర్రన్న తెలిపారు. తాగునీటి ట్యాంకు పైకి ఎక్కేందుకుగాను ఇనుప కడ్డి మెట్లను కొత్తగా ఏర్పాటు చేయాలన్న దాదాపు 2 లక్షల దాకా ఖర్చవుతున్నట్లు గ్రామానికి వచ్చే 60 వేల రూపాయల బడ్జెట్‌కు గాను 19 వేల రూపాయల ట్రాక్టర్ కంతు, 17 వేల రూపాయల ఇద్దరు కార్మికులకు జీతాలు, 7 వేలు గ్రామానికి సంబంధించిన కరెంటు బిల్లు చెల్లింపు, మరో 6 వేలు ట్రాక్టర్‌కు డీజిల్ పోసేందుకు ఖర్చవుతున్నట్లు తెలిపారు. వచ్చే బడ్జెట్ ఈ విధంగా ఖర్చవు తున్నట్లు సర్పంచ్ ఎర్రన్న వివరించారు. అన్ని నిధులు చిన్న గ్రామ పంచాయతీలో లేవని ఇదే విషయమై సంబంధిత మిషన్ భగీరథ అధికారులకు వివరించానని గతంలో నిర్మించిన ట్యాంక్ కావ డంతో మాకు సంబంధం లేదని మిషన్ భగీరథ అధికారులు చెప్పుకొస్తున్నారని సర్పంచ్ ఎర్రన్న ప్రభాతవార్తకు వివరించారు. మా గ్రామంలో గల తాగునీటి ట్యాంకును శుభ్రపరచాలంటే తుప్పు పట్టిపోయిన ఇనుపకడ్డి మెట్లను కొత్తగా ఏర్పాటు చేస్తేనే కూలీలు పైకి ఎక్కి శుభ్రపరచడం, బ్లీచింగ్ పౌడర్ వేయడం జరుగుతుందని పాడైపోయిన ఇనుపమెట్ల స్థానంలో కొత్తగా ఏర్పాటు చేయాలంటే గ్రామ పంచాయతీ బడ్జెట్ సరిపోదని అలాగే 5 నెలలుగా గ్రామ పంచాయతీకి ప్రభుత్వాలు బడ్జెట్ విడుదల చేయలేదని ఇప్పటికే చేసిన పనులకు బిల్లులు కూడా మంజూరు కాలేదని సర్పంచ్ వాపోయాడు. అందుకే రెండు లక్షల రూపాయల నిధుల మంజూరు కోసం జిల్లా కలెక్టర్ నిధుల నుండి లేదా అలంపూర్ ఎమ్మెల్యే లేదా స్థానిక మండల ప్రజా ప్రతినిధుల నుండి సుమారు 2 లక్షల రూపాయలు బడ్జెట్ కేటాయిస్తే మా గ్రామ సమస్య పరిష్కారమవుతుందని అప్పుడే తాగునీటి ట్యాంకును శుభ్రపరిచి గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే అవకాశం ఉందని మా సమస్యను పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని సర్పంచ్ ఎర్రన్న ప్రభాతవార్తతో వాపోయాడు.

## కాసులు కురిపించే కివీ పండ్లు.. ఆరోగ్యానికి ఎంతో మేలు!

▸▸ ఔషధ గుణాలుండడంతో అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ▸▸ ప్రస్తుతం డెంగ్యూ వంటి విషజ్వరాలు వచ్చిన వెంటనే గుర్తొచ్చే పండు కివీ



**వనపర్తి టౌన్, జనవరి 22 ప్రభాతవార్త:** ఆరోగ్య గుణాలు పుష్కలంగా కలిగిన కివీ పండ్లను సాధారణంగా చైనా, న్యూజిలాంగ్, జపాన్ దేశాల్లో వాణిజ్య పంటలుగా సాగు చేస్తారు. ఈ పండులో అన్ని రకాల ఔషదగుణాలుండడంతో అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉంది. ప్రస్తుతం డెంగ్యూ వంటీ విషజ్వరాలు వచ్చిన ఆరోగ్యం క్షీణించినా వెంటనే గుర్తొచ్చే పండ్లు కివీ. దీంతో రైతులు ఈ సాగుకు పెద్దమొత్తంలో ముందుకు వస్తున్నారు.

**ప్రస్తుతం భారత్‌లో..**

హిమాచల్‌ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, కేరళ, జమ్ముకాశ్మీర్, అరుణాచల ప్రదేశ్‌తో పాటు మేఘాలయ రాష్ట్రాల్లోని కొండ ప్రాంతాల్లో జోరుగా సాగుతోంది. అయితే ఈ సాగులో అధిక పెట్టుబడి పెట్టాల్సి నప్పటికీ లాభాలు మాత్రం ఆశించిన దానికంటే ఎక్కువే వస్తాయంటున్నారు శాస్త్రవేత్తలు. ఈ సాగుకు వివిధ దశల్లో వివిధ వాతావరణ పరిస్థితులు అవసరపడతాయి. ప్రధానంగా పంట ప్రారంభ సమయంలో శీతల వాతావరణ అవసరం ఉంటుంది. కాగా పూత, కోత సమయంలో అధిక చల్లదనం ఉండకూడదంటున్నారు నిపుణులు. శాస్త్రవేత్తల వివిరాల ప్రకారం చలికాలంలో ఉష్ణోగ్రత 10 డిగ్రీల ఫారెన్‌హీట్ కంటు తక్కువ ఉంటే మొక్క చనిపోయే అవకాశాలున్నాయి. ఇక వేసవి కాలం అయితే చాలా జాగ్రత్తలు పాటించడం అవసరమని నిపుణులు అంటున్నారు.

**సాగు ఇలా..?**

ఇది సున్నితమైన పంట కాబట్టి సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశాలున్నాయి". కివీ పండ్ల సాగుకి సారవంతమైన బంకమట్టి, ఎర్రమట్టి నేలలు అనుకూలం. ఈ మొక్క ఎండ తగిలితే వృద్ధి వేగంగా ఉంటుంది. సాధారణంగా మొక్కలు నాటే ప్రక్రియ జనవరి నుంచి మొదలవుతుంది. అయితే ప్రస్తుతం ఇందులో హార్బీ, అనన్డాయా, డంబార్డన్ ఓక్స్, జెనివా హార్బీ, ఆంగ్రీ హార్బీ మేల్ రష్యన్ వంటి చాలా రకాలున్నప్పటికీ భారత్ లో హేవార్డ్ రకాన్ని సాగు చేస్తున్నారు. కివీ సాగులో మొక్కలను అంటుకట్టే విదానంలో పెంచుతారు. ఎక్కువ లోతులో మొక్కను నాటుకోకుండా..మొక్క పొడవు ఆధారంగా నిర్దిష్ట లోతులో మాత్రమే నాటుకోవాలని మొక్క త్వరగా పెరగాలంటే అదనపు కొమ్మలను కత్తిరిస్తూ పర్యవేక్షిస్తుండాలి.. మీరు ఎంచుకునే మొక్క రకం, అవలంబించే పద్ధతి ఆధారంగా మొక్కల మధ్య దూరం ఉంటుంది. సాధారణంగా మొక్కల మధ్య 5మీటర్లు, వరుసల మధ్య 4మీటర్ల దూరం పాటించి మొక్కలు నాటుకోవాలి. ఈసాగులో నీటిపారుదల వ్యవస్థ కీలక పాత్ర 10-15రోజుల వ్యవధిలో నీటిని అందించాలి. సరైన నీరు లేకపోతే పంటలో ఫంగస్ చేరి నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ పంటకు తెగుళ్లు ఎక్కువ ఆశిస్తాయి. ప్రధానంగా ఆర్మిల్లేరియా రూట్ రోట్, బాక్టీరియల్ బ్లైట్, రక్తస్రావం కాంకర్,క్రౌన్‌గాల్ అనే తెగుళ్ల ఆశించి పంటకు నష్టం కలిగిస్తాయి. పంటకు నష్టం కలిగిస్తాయి. పంటలో కలుపు ఎప్పటికప్పుడు తొలగించాలి. ఇక పంట విషయానికొస్తే మొక్క నాటిన 4-5ఏళ్ల పంట చేతికి వస్తుంది. వాణిజ్య పరంగా సాగుచేస్తే మాత్రం ఇంకా ఎక్కువ రోజులు పట్టే అవకాశాలున్నాయి. సగటున ఒక మొక్క 50-100 కిలోల దిగుబడినిస్తుంది. హెక్టారుకు దాదాపు 25 టన్నుల దిగుబడి వస్తుంది. అయినప్పటికీ పెట్టుబడి కూడా ఎక్కువే అవుతుంది. ప్రస్తుతం మార్కెట్‌లో కివీ కి మంచి డిమాండ్ ఉంది.కాబట్టి జాతీయంగా, అంతర్జాతీయంగా మార్కెటింగ్ చేసుకోవాలి. సాధారణంగా ఈ పండ్లు ఆగస్టు నెలలో చేతికి అందుతాయి. అయినప్పటికీ కాయలో రుచి పెరగాలనే ఉద్దేశంతో కోతలను అక్టోబర్, నవంబర్ నెలలో చేపడతారు. అది కూడా కాయ గోధుమ రంగులోకి మారి పక్వానికి వచ్చిందని నిర్ధారించిన తర్వాతే కోతలు చేపట్టాలి. మీరు కూడా ఈ సాగు చేయాలనుకుంటే దీనికి సంబందించి పూర్తి వివరాలు, శిక్షణ తీసుకొని మొదలు పెట్టండి.

" పంట కోతలు చేపట్టిన తర్వాత దాదాపు 5వారాల వరకు శీతల పరిస్థితుల్లో నిల్వ ఉండవచ్చు. అందులో నుంచి బయటికి తీసి 2-3 రోజుల వరకు ఉండవచ్చు""

## క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ
- ఫైనల్ విజేత ఢిల్లీ క్రికెట్ టీం ఘన విజయం
- రన్నర్, విన్నర్, విజేత వీరహనుమాన్ రాయచూరు



విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**గద్వాల టౌన్,జనవరి 22 ప్రభాతవార్త:** ఆజాదికా అమృత్ మహోత్సవం సందర్భంగా నార్త్ అమెరికా తెలుగు అసోసియేషన్ సేవాడేస్ సందర్భంగా నాటా మురారి వెంకటరమణరెడ్డి, పి. జయసింహారెడ్డి, మురారి మల్లికార్జునరెడ్డి వారి సహకారంతో నార్త్ అమెరికా తెలుగు అసోసియేషన్ అరుణ భరత సింహారెడ్డి ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలో జనవరి 15 నుండి 22 వరకు తేరు మైదానంలో జరిగే 2023 ప్రైమ్ మినిస్టర్ కప్ టి20 ఇంటర్నేషనల్ క్రికెట్ టోర్నమెంట్ సోమనాద్రి స్టేడియంలో ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా డికె అరుణ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరెంద్రమోడీ ఖేలో ఇండియా స్ఫూర్తితో దేశంలో గ్రామీణ క్రీడను దేశస్థాయికి ఎదిగేలా నరెంద్రమోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి మండల కేంద్రంలో గ్రామాలలో క్రీడాకారులను గుర్తించి మండల స్థాయి క్రికెట్ ఏర్పాటు చేస్తామని అన్నారు.ఇండోర్ స్టేడియంను నేను మంత్రిగా ఉన్నప్పుడు ఏర్పాటు చేశామన్నారు. గద్వాలలో క్రీడలకు ప్రసిద్దిగా ఫుట్‌బాల్, క్రికెట్,వాలీబాల్, కబడ్డి, ఖోఖో పలు క్రీడలు ఏప్రిల్, మే నెలలో మహిళల టోర్నమెంట్ నిర్వహిస్తామని తెలిపారు. గద్వాల మధ్య ఆంజనేయస్వామి గుడిదగ్గర క్రికెట్ అకాడమి ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. నెట్ క్రికెట్ ఫ్రీ కోచింగ్ ఇవ్వబడతుందని ముఖ్యంగా మహిళలకు కోచింగ్ ఇవ్వబడుతుందన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు డికె అరుణ అభినందనలు తెలియజేశారు. ఫైనల్ మ్యాచ్ ఢిల్లీ వర్సెస్ వీర హనుమాన్ రాయిచూర్ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న ఢిల్లీ జట్టు బ్యాటింగ్‌కు దిగిన వీరహనుమాన్ జట్టు 20 ఓవర్లు పూర్తయ్యే సరికి 175 పరుగులు చేసి ఆలౌట్ అయ్యారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ జట్టు 15.1 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ టోర్నమెంట్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ భారత్ శర్మ ఢిల్లీ అందుకోగా, బెస్ట్‌వికెట్ కీపర్ రఘువీర హనుమాన్ రాయచూర్ అందుకున్నారు. బెస్ట్ బ్యాట్‌మెన్ విఘ్నేష్ అగర్వాల్, బెస్ట్ బౌలర్ సచిన్ గురవర్‌లు అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం కృష్ణారెడ్డి, టిఎసి జిల్లా అధ్యక్షుడు మురారి సోమశేఖర్‌రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బండల పద్మావతి, టిసిఎ జిల్లా ప్రధాన కార్యదర్శి కబీర్‌దాస్ నరసింహ, పట్టణ అధ్యక్షుడు బండల వెంకట్రాములు, కౌన్సిలర్ త్యాగరాజు, టిసిఎ ట్రెజరర్ శ్రీధర్, టిసిఎ లీగల్ అడ్వైజర్ నరెందర్‌రెడ్డి, టిసిఎ జిల్లా ఉపాధ్యక్షుడు మురళి, టిసిఎ సెక్రెటరీ అనిల్, టిసిఎ కోచ్లు ప్రవీణ్, జియా, సీనియర్ క్రికెట్ క్రీడాకారులు శోభన్, పవన్, నరసింహదాసు, రెడ్డి, టిసిఎ శుకుర్, పాషా తదితరులు ఉన్నారు.

## ప్రజలు ఓటు హక్కుతో టీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇవ్వాల్సిందే

### -మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి



దళిత, గిరిజన ఆత్మగౌరవ సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి





దళిత, గిరిజన ఆత్మగౌరవ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి, మాట్లాడుతున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

**బిజినపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:** దళిత గిరిజనపులపై దాడి చేయించిన బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు ఓటు హక్కుతో వీఆర్ఎస్ ఇవ్వాల్సిందేనని మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం జిల్లా కా ంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన దళిత గిరిజన ఆత్మగౌరవ సభలో ప్రజలనుద్ధేశించి నాగం జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 47 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎమ్మెల్యే, మంత్రిగా ప్రజలకు ఎన్నో సేవలు చేశానని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తాను మంత్రిగా ఉన్నప్పుడే కల్వకురి ఎత్తిపోతల పథకం తీసుకొచ్చి ప్రారంభించానని, కరువు జిల్లా, వలస జిల్లాగా పేరు ఉన్న పాలమూరు జిల్లాలో ప్రతి మండలంలోని మేజర్ గ్రామాల్లో ప్రాథమిక వైద్య కేంద్రాలను ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా వైద్యం అందించానన్నారు. పేదల కోసం పరితపించే నాపై, నా వెంట వచ్చిన దళిత గిరిజన నాయకులపై అత్యంత క్రూరంగా అమానుషంగా దాడి చేయడం ప్రజాస్వామ్యాని కూడి చేయడమేనన్నారు. స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి తనకు వయస్సు అయిపోతుందని, చేతకాదని హేళన చేస్తూ మాట్లాడుతున్నాడని, అందుకు సమాధానం వచ్చే ఎన్నికల్లో ఎవరికి చేతకాదో ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. గ్రామాల్లో దళిత గిరిజన ఆత్మగౌరవ సభకు వస్తున్న ప్రజలను అధికార పార్టీ నాయకులు సంక్షేమ ఫథకాల ఫలాలు నిలిపివేస్తామని భయపెట్టిన, అడ్డుకున్న పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పక్కా ఇండ్లు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి బడుగు బలహీన వర్గాలకు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ సుపరిపాలన అందిస్తుందన్నారు. అనంతరం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార పార్టీ నాయకుల ఆగడాలు శృతిమించాయని, వారికి చరమగీతం పాడాల్సిన సమయం వచ్చిందన్నారు. పిట్టల దొర వేషాలేస్తూ ప్రజలను ఏ మారుస్తున్న సీఎం కేసీఆర్‌ను ప్రజలంతా కలిసి ఫాం హౌస్‌కే పరిమితం చేయాలన్నారు. ఎన్నో ప్రభుత్వ రంగా సంస్థలను నిర్వీర్యం చేసి నాశనం చేశారని, ఇంటికో ఉద్యోగం, దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని ప్రగల్భాలు పలికిన సీఎం కేసీఆర్ చేతుల్లో చేసిందేమి లేదని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంపత్ కుమార్, మల్లురవి, మాజీ మంత్రి పుష్పలీల, బాల్‌రాంనాయక్, చిన్నారెడ్డి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, షబ్బీర్ అలీ, ప్రీతం వినోద్, కొత్వాల్ శివసేనారెడ్డి, నాగం శశిధర్‌రెడ్డి, రోహిత్ చౌదరి, మండల అధ్యక్షులు సువాసనరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఆంజనేయులు, ఉప సర్పంచ్‌లు మిద్దె రాములు, పులిదండ నాగేష్, మల్లేష్, అర్థం రవి, పాండు, కుర్మయ్య, వెంకటేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## దళిత గిరిజన ఆత్మగౌరవ సభ సక్సెస్

### -కాంగ్రెస్ పార్టీ సభకు పోటెత్తిన జనం...

### -సభ విజయవంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఫుల్ జోష్



టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డికి గజమాలతో స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు

**బిజినపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:** దళిత గిరిజన కాంగ్రెస్ పార్టీ నాయకులపై బీఆర్ఎస్ నాయకుల దాడికి నిరసనగా చేపట్టిన దళిత గిరిజన ఆత్మగౌరవ సభ సక్సెస్ అయ్యిఇందని బిజినపల్లి మండల అధ్యక్షులు సుహాసన్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దళిత గిరిజన కాంగ్రెస్ నాయకులు మిద్దె రాములు, వాల్యానాయక్‌లపై దాడి చేసిన ఘటనకు నిరసనగా రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులంతా కలిసికట్టుగా అధికార పార్టీ నాయకుల దుశ్చర్యను ముక్తకంఠంతో ఖండించారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత, గిరిజన ఆత్మగౌరవ సభకు జనం పోటెత్తడంతో సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఫుల్ జోష్ వచ్చిందని, దళిత ఆత్మగౌరవ సభ స్ఫూర్తిగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జోడో హాత్ కార్యక్రమాల ద్వారా ఇంటింటికి తిరిగి అధికార పార్టీ ఆగడాలను వివరిస్తామని నాయకులు సభా ముఖంగా ప్రజలకు తెలిపారు. రాబోవు సాధారణ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీకి చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టే దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి దాదాపు 30వేల మందికి పైగా ప్రజలు హాజరయ్యారన్నారు. స్వచ్ఛందంగా హాజరైన ప్రజలందరికి మండల అధ్యక్షులు సుహాసన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.